క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా

ఉయ్యాలవాడ : స్థానిక గ్రామ సచివాలయ పరిధిలో వలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న కె.మహేశ్వరి, బేబి ఉష వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేశారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డికి రాజీనామా పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న న్యాయవాదులు

నంద్యాల(వ్యవసాయం): బార్ అసోసియేషన్‌కు బెంచీకి స్నేహపూర్వక వాతావరణం కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు రావినూతల దుర్గాప్రసాద్, భూపని వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. అలాగే గతంలో పనిచేసిన బార్ అసోసియేషన్ నాయకులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు జడ్జి పోటీ పరీక్షలకు ప్రత్యక్ష న్యాయ నిపుణులతో సలహాలు, పాఠ్యాంశాలు ఉచితంగా బోధించే ఏర్పాటు కల్పిస్తామన్నారు. న్యాయవాదులు మద్దిలేటిరెడ్డి, జీవన్‌కుమార్, రమణ, భూమా వెంకటేశ్వరరెడ్డి, రమణ, రఘుప్రకాష్, భూపాల్‌రెడ్డి, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

దొర్నిపాడు: మండలంలోని 26 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లకు సంబంధించిన 3,322 స్లిప్పులను సోమవారం బీఎల్‌ఓలకు అందజేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మొత్తం 20,287 ఓటర్లకు ఉన్నట్లు చెప్పారు. మిగతా 16,965 స్లిప్పులను వెంటనే పంపిణీ చేస్తామన్నారు. మే 13న జరిగే పోలింగ్ రోజు ఓటర్లు తప్పని సరిగా స్లిప్పును వెంట తీసుకెళ్లాలని కోరారు.

చాగలమర్రి: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వం పూర్తి కావడంతో, సోమవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి 52 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు స్లిప్‌లను సంబంధిత బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నారని ఏఈఆర్‌ఓ వెంకటరవణమ్మ తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైనవారు, నడవలేని వృద్ధులు, పోలింగు కేంద్రానికి రాలేని దివ్యాంగులు, జర్నలిస్టులు ఇంటి వద్దనే ఓటు వేసే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవటానికి మండలంలో సుమారు 42 దరఖాస్తులు నమోదైనట్లు ఏఈఆర్‌ఓ తెలిపారు. వారందరికి ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఆమే తెలిపారు.

రెండు పద్ధతుల్లో పింఛన్ల పంపిణీ

నంద్యాల(అర్బన్): మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు పద్ధతుల ద్వారా పింఛన్ల పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని ఎంపీడీఓ సౌభాగ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అకౌంట్ ద్వారా దాదాపు 75శాతం వారి వారి ఖాతాల్లో పెన్షన్ బదిలీ చేస్తామని, మిగిలిన 25శాతం పెన్షనర్లకు డోర్ టు డోర్ పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలకు జమ చేయబడిన మొత్తాల్లో తిరస్కరించిన వారికి మళ్లీ ఇంటింటికీ వెళ్లి అందజేస్తామన్నారు. సమాచారాన్ని పింఛన్‌దారులకు త్వరలో తెలియజేస్తామని, లబ్ధిదారులు సచివాలయానికి రావాల్సిన అవసరం లేదని చెప్పారు.

ఇంటివద్దనే పింఛన్ల పంపిణీ

దొర్నిపాడు: మండలంలోని 9 సచివాలయాల పరిధిలోని 917 మందికి ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. బుర్రారెడ్డిపల్లె 133, చాకరాజువేముల 178, దొర్నిపాడు–1లో 92, దొర్నిపాడు–2లో 87, గుండుపాపల 98, కొండాపురం 114, క్రిష్టిపాడు 75, డబ్ల్యూ గోవిందిన్నె 83, డబ్ల్యూ కొత్తపల్లె 57 పింఛన్లను ఇంటివద్దనే ఇస్తారని చెప్పారు. మిగిలిన లబ్ధిదారురులకు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేస్తార న్నారు.

నంద్యాల(సిటీ): పట్టణ పరిధిలోని పింఛన్‌దారులకు మే 1న ఉదయం 10.30 గంటలకు 75శాతం మందికి బ్యాంక్ అకౌంట్లలో, 25 శాతం మందికి నేరుగా ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము అందిస్తామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నడవలేని దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, సైనిక్ వెల్ఫేర్ ఫింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి ఇస్తారన్నారు. బ్యాంక్ ఖాతాలకు జమ కాని వాటికి మే 3న సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి అందజేస్తారని వివరించారు. లబ్ధిదారులు సచివాలయం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు.

కుమారస్వామికి షష్టి పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో షష్టిని పురస్కరించుకుని లోకకల్యాణార్థం ఆదివారం ఆలయ అధికారులు, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

టీడీపీ మాయ మాటలు నమ్మొద్దు

బొమ్మలసత్రం: చంద్రబాబు బూటకపు హామీలు, మాయమాటలు నమ్మి మోసపోవద్దని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో ఇన్‌చార్జ్ యూసుఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనకు హారతులు, గజమాలలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ఇంత పెద్ద సంఖ్యలో రావడం సంతోషంగా ఉందన్నారు. 2019కి ముందు జగనన్న ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చారని, ఇప్పుడు కూడా కేవలం నెరవేర్చ గలిగినవి మాత్రమే చెప్పారని, వారిలాగా మభ్యపెట్టే హామీలు ఇవ్వలేదని చెప్పారు. రానున్న కాలంలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని కోరారు. టీడీపీ నాయకులు కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు అమలు సాధ్యం కాని హామీలతో మరోసారి మీముందు వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని, మంచి చేసే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, అస్లాం, వసీమ్, నూర్, మహబూబ్, మహమ్మద్, అబ్బాస్, అలీ, కలాం, చంద్రశేఖర్, రాజేష్, చెన్నయ్య, సర్దార్, లింగమయ్య, ఫకీర్‌బాషా, సుబ్బరాయుడు, నాగరాజు, నాయక్, దీపక్, నాయక్ పాల్గొన్నారు.



37వ వార్డు వాసులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

ఊడుమాల్పురంలో..

బొమ్మలసత్రం: ఈ ఐదేళ్లలో ఊడుమాల్పురం గ్రామ పంచాయతీ పరిధిలో రూ.1.90 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, సంక్షేమ పథకాల ద్వారా రూ.12.65 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల శివారులోని 32వ వార్డు



32వ వార్డు లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

ఊడుమాల్పురం సచివాలయం పరిధిలోని ఆటో నగర్, వెంకటేశ్వరాపురం ప్రాంతాల్లో శిల్పా రవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 32వ వార్డులోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ.1.20 కోట్లతో అర్బన్ హుల్త్ సెంటర్‌ను బొమ్మలసత్రం వద్ద నిర్మించామన్నారు. ఆటోనగర్‌లో రూ.35 లక్షలతో డ్రైనేజీలు, రూ.11 లక్షలతో సీసీ రోడ్లతో పాటు కల్వర్టులు నిర్మించామని వివరించారు. మండల పరిషత్



శిల్పా రవికి హారతి ఇస్తున్న మహిళలు

భవనాన్ని రూ.4.99 లక్షలతో, ఉన్నత పాఠశాల భవనాన్ని రూ.17.99 లక్షలతో ఆధునీకరిస్తున్నామన్నారు. మరోసారి తమను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు తిక్కారెడ్డి, కాశిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, గడ్డం విజయభాస్కరరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రఘురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, శేషన్న, నాగమద్దిలేటి, ఓబులపతి, ఈశ్వరయ్య, ఫరూక్ , శంకర్, వెంకటసుబ్బయ్య, విజేయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

బొమ్మలసత్రం: ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే తిరిగి పార్టీని గెలిపిస్తాయని శిల్పా నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ మాటలు నమ్మి చేజేతులా సంక్షేమం, అభివృద్ధిని దూరం చేసుకోవద్దని ప్రజలను కోరారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాశిం, చిన్నరామయ్య, సలాంఖాన్, గౌండా రసూల్, మాలిక్, వేణుగోపాల్, వలి, తిరివీధి సురేష్, సముద్రాల కుమార్, అలీ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని స్థానిక 23వ వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, ఇన్చార్జ్ పార్ధసారధి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మురళి నాయకులు పుల్లయ్య, శివకుమార్, గౌతమ్, శ్రీను, చిన్నా, నరసింహులు, సాయి, మోహన్, శిల్పారమణ, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో..

నంద్యాలను జిల్లాగా మార్చి అభివృద్ధిని చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని శిల్పా రెడ్డి అన్నారు. పట్టణంలోని 20 వార్డులో కౌన్సిలర్ మురళి, ఆంజనేయులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో నంద్యాల వాసుల కల నేరవేరిందన్నారు. అంతే కాకుండా ప్రతి ప్రాంతంలో అర్బన్‌హెల్త్ సెంటర్లు, ఆర్బీకేలు, సచివాలయాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన జగనన్న ప్రభుత్వాన్నిఇ మరోసారి ఓటుతో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. రామచంద్రుడు, రాజశేఖర్, హుసేనమ్మ, అలియాజ్, మున్ని, రమణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



అన్నా.. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటున్న నాగిని రవిసింగారెడ్డి



అక్కా.. రవి అన్నను గెలిపించాలని కోరుతున్న శిల్పా రెడ్డి

నంద్యాల(అర్బన్): మంచి చేస్తున్న జగనన్ననే మరోసారి గెలిపించాలని శిల్పా రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం మండలంలోని బిల్లలాపురం గ్రామంలో సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీరాములుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చిన్నరామకృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, రంగయ్య, దేవేంద్రుడు, చిలుకల రంగయ్య, మద్దిలేటి పాల్గొన్నారు.



దొర్నిపాడులో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

దొర్నిపాడు: మోసం, దగా, వెన్నుపోటుకు చిరునామా చంద్రబాబు అని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రం దొర్నిపాడులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తన కుమారుడు గంగుల బింజేంద్రారెడ్డి ఎమ్మెల్యేగా, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి బరిలో ఉన్నారని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ శకుంతల, ఎంపీపీ మోహన్‌నాయుడు, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్ కాకర్ల మోహన్‌నాయుడు, ఎంపీపీ, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, సర్పంచులు సానికా దేవమణి, మాధవీలత, ప్రమీలమ్మ, నాయకులు బత్తుల కృష్ణయ్య, మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బండారు శ్రీనివాసులు, బత్తుల రాజు, వీరగంధం రత్నబాబు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చి విశ్వసనీయతకు మరో రూపంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని, మళ్లీ మనమంతా ఆయనకు మద్దతుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధార్థరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని గోవిందపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చామల చంద్రశేఖర్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, సచివాలయ కన్వీనర్ లాలమ్మగారి హుసేని, ముసాని శివానందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి, ముసాని శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



దొర్నిపాడు బీసీ కాలనీలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న గంగుల



ఆర్.జంబులదిన్నెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి

జంబులదిన్నెలో..

ఐదేళ్లలో ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి ప్రజలకు వివరించారు. సోమవారం ఎంపీటీసీ బాలిరెడ్డితో కలిసి మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. దుత్తల మీనాక్షి, పోచా రాధమ్మ, బుడ్డా పద్మావతమ్మ, మహేశ్వరమ్మ, లక్ష్మీకాంత్‌రెడ్డి, గోవిందరెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుద్రవరం: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, గంగుల సారికా రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో రెండో రోజు సోమవారం ప్రధాన రహదారి,బెస్త కాలనీల్లో ప్రచారం చేశారు. కొల్లం పుల్లయ్య, తెలుగు బాబు, ఆర్ఎంపీ ప్రభాకర్, లింగం బ్రహ్మయ్య, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మధు, వెంకటేశ్, హరినారాయణ, కమ్మ సింహం, బాలి, బైరి హరి, శంకర్, నంబర్‌వన్ వుశేని, లద్దన్న, డిష్ భాస్కర్, బాలీశ్వర్‌రెడ్డి, హరినారాయణ, గఫూర్ సాహెబ్ ఉన్నారు.



రుద్రవరం బెస్త కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మూడురాళ్లపల్లెలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో భూమా కిశోర్‌రెడ్డి

చాగలమర్రి: మండలంలో మొదటి జెడ్పీటీసీగా గెలుపొందిన దివంగత పులివీరమ్మ కుటుంబంతో పాటు, మరో 19 కుటుంబాలు సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మొత్తం వంద మంది పార్టీలో చేరగా భూమా కిశోర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో.. పులి చిన్న ఓబుల్‌రెడ్డి, పులి రామసుబ్బారెడ్డి, పులి చంద్రశేఖర్‌రెడ్డి, నల్గొండ నరసింహారెడ్డి, కె.బ్రహ్మయ్య, కె.సుమన్ కుమార్‌రెడ్డి, కె.మద్దిలేటి, మధుతో పాటు 70 మంది ఉన్నారు. స్థానిక నాయకులు సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, జయప్రసాద్‌రెడ్డి ఉన్నారు. అనంతరం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన సర్పంచ్ లక్ష్మీఓబులమ్మ మృతదేహం పై పూలమాల ఉంచి కిశోర్ రెడ్డి నివాళులర్పించారు.

బొమ్మలసత్రం: స్థానిక గోపాల్ నగర్ వీధికి చెందిన టీడీపీ నాయకులు దాదాతో పాటు వంద కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మార్కెట్ కలాం, బాషా, బిదేదుల్లా, రవి పాల్గొన్నారు.



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన 1వ వార్డు టీడీపీ నాయకులు

➡ పట్టణంలోని హరిజనవాడ 1వ వార్డు టీడీపీ నాయకులు పెద్దమాతంగి మధుకుమార్‌తో పాటు 50 కుటుంబాలు.. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రన్న, నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో చేరారు. వారికి శిల్పామోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ



మహానందిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పండితులు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ ముందుగా పల్లకీలో కొలువైన స్వామివార్లకు హారతిపూజలు, అలంకార పూజలు, ఉత్సవ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాకారాల్లో ఉత్సవం వైభవంగా జరిగింది. రాత్రి స్థానిక యాగశాలలో స్వామివారికి జరిగిన ఏకాంత సేవ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి.

ధ్రువ పత్రాల పంపిణీ

చాగలమర్రి: ఒకేషనల్ కోర్సు ఎలక్ట్రానిక్స్ విభాగంలో 12 రోజుల ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న 26 మంది విద్యార్థులకు హెచ్ఎం కోటయ్య, వృత్తి విద్య ఉపాధ్యాయురాలు ఎస్ మధురిమ సోమవారం ధ్రువ పత్రాలను అందజేశారు.



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చింతకొమ్మదిన్నె టీడీపీ నాయకులు

ఎన్ని కుయుక్తులు పన్నినా విజయం మాదే

- జగనన్నను మరోసారి ఆశీర్వదించండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల

ఆళ్లగడ్డ: ఓటమి భయంతో కూటమి నేతలు ఎన్ని కుయుక్తులు పన్నినా, దుష్ప్రచారాలు చేసినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతకొమ్మదిన్నె, పాతకందుకూరు, ఎస్ లింగందిన్నె, గూబగుండం, గోపాలపురం, పేరాయిపల్లె, జి.జంబులదిన్నె, నల్లగట్ల, బత్తలూరు, బృందావనం, నందింపల్లె, శాంతినగరం, బిజయనగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో 99శాతం మేనిఫెస్టో అమలు చేసినప్పుడే ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా జగనన్న మేనిఫెస్టో రూపొందించారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో జనాన్ని మోసం చేసేందుకు ఫిక్స్ చేశారని ఎద్దేవా చేశారు. వారు ఎన్ని గిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక..

చింతకొమ్మదిన్నె, పాతకందుకూరు తదితర గ్రామాల్లో రోడ్‌షోలో భాగంగా టీడీపీ, బీజేపీ, తటస్థులు సుమారు 150 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొశెట్టి నాగేశ్వరావు పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని నగళ్లపాడు, కలుగొట్లపల్లె, నేలంపాడు గ్రామాల్లో గంగుల అవంతికారెడ్డి సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, గణేష్‌రెడ్డి, దస్తగిరి, మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, దస్తగిరిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పత్తినారాయణ, షేక్ మహమ్మద్ సోహెల్, రమణారెడ్డి, చిన్న రాముడు, నరసింహారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నాగేశ్వరరావు, పగిడాల బాబు, రఘురామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: మండల కేంద్రం శిరివెళ్లలో సోమవారం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. స్థానిక 1,2 ,3, 4 వార్డుల్లోని ముబారక్‌పేట, డేగలపేట, బలిజపేట, సలాదిపేట, చాకలిపేటలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ వసీం, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కొత్త మేనిఫెస్టో, ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డిని గెలిపించాలని సర్దార్, తంబా అబ్దుల్లా, హఫీజ్, తిమ్మరాయుడు, ముడిమేల నాగరాజు, నాగన్న, ఉల్లి సుబ్బరాయుడు, పెద్దన్న, మనోహర్ పాల్గొన్నారు.



కలుగొట్లపల్లెలో ఓటర్లను అభ్యర్థిస్తున్న గంగుల అవంతికా రెడ్డి

ఎన్నికల నిబంధనలు పాటించాలి

నంద్యాల: ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల, వ్యయ పరిశీలకులు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నియమావళి ప్రకారం అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, సభలు అనుమతులు, ఇతర కార్యకలాపాలకు వచ్చే దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే అభ్యర్థులు ఎన్నికల వ్యయంపై రిజిష్టర్లు నిర్వహించాలని, ప్రత్యేక బ్యాంక్ ఖాతాలను ప్రారంభించి వాటి నుంచే ఖర్చు చేయాలని చెప్పారు. మే 2, 6, 10వ తేదీల్లో ఖర్చు వివరాలను తనిఖీ చేస్తామన్నారు.

పాణ్యం అసెంబ్లీ బరిలో 14మంది

కర్నూలు(సెంట్రల్) : పాణ్యం అసెంబ్లీ బరిలో 14మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆ నియోజకవర్గం ఆర్వో/జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన గౌరు వెంకటరెడ్డి సోమవారం ఉపసంహరించుకున్నారు. దీంతో బరిలో 14 మంది మిగిలారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి సీలింగ్ ఫ్యాన్, టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డికి సైకిల్, సీపీఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు సుత్తి , సికిల్ స్టార్, బీఎస్పీ అభ్యర్థి దాసరి రామ శేషయ్యకు ఏనుగు గుర్తులు ఉంటాయన్నారు. ఇక మిగిలిన 10 మందికి వివిధ గుర్తులు కేటాయించినట్లు చెప్పారు. సమావేశంలో కల్లూరు తహసీల్దార్ మునివేలు, ఎన్నికల సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి మృతి

మహానంది: మహానంది దేవస్థానంలో గుమస్తాగా చేరి సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ పొందిన పాతకోట బాలసుబ్రహ్మణ్యం(బాబురావు) మృతి బాధాకరమని ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అన్నారు. సోమవారం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ. 25వేలు ఆర్థిక సాయం అందించారు. ఏఈఓ యరమల మధు, సిబ్బంది హరినాథ్, ముఖ్య అర్చకులు మామిళ్లపల్లి రాఘవశర్మ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం అభివృద్ధే లక్ష్యం

నంద్యాల(అర్బన్): వాల్మీకి సంఘం అభివృద్ధే లక్ష్యమని ఎంవీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులికొండన్న తెలిపారు. సంఘాభివృద్ధి కోసం యువకులకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నంద్యాల నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడిగా బోయ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని రమేష్ చెప్పారు.